ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 28.12.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశం గర్వించదగిన ఎన్నో విజయాలకు ఈ ఏడాది సాక్షిగా నిలుస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోది పేర్కొన్నారు.

2. వికసిత భారత్ సాధనలో ప్రజలు సంకల్ప స్ఫూర్తితో , నిర్మాణాత్మక భాగస్వామ్యాన్ని పోషించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు.

3. రేపటి నుంచి తెలంగాణ శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. పలు కీలక అంశాలు ఈ సమావేశాల్లో చర్చకు రానున్నాయి.

4. రాష్ట్ర వ్యాప్తంగా రాగల రెండు రోజులు కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 2 నుంచి 3 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

**MKB**

1. మన దేశం గర్వించదగిన ఎన్నో సంఘటనలకు 2025 సంవత్సరం సాక్షిగా నిలుస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమో ది మన్ కీ బాత్ కార్యక్రమం 129వ సంచికలో పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తో దేశ శక్తి సామర్థ్యాలు ప్రపంచం ముందు ఆవిష్కృతమయ్యాయని , దేశంలో ప్రతి పౌరుడికి ఆపరేషన్ సింధూర్ ఎంతో గర్వకారణంగా నిలిచిందని ప్రధాని పేర్కొన్నారు. వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా దేశ వ్యాప్తంగా ప్రజల్లో ఐక్యతా స్ఫూర్తి వ్యక్తమైందని మోదీ అన్నారు.

**బైట్ - స్టార్టింగ్ ఇయర్ ఎండ్, ఆపరేషన్ సిందూర్**

2. **ఆంధ్రప్రదేశ్ లేస్ క్రాఫ్ట్ (బైట్)**

మన సంప్రదాయ కళలు సమాజం లో బలమైన ప్రభావాన్ని కనబరుస్తున్నాయని వాటి ద్వారా ఆర్థికంగా కూడా ఉపాధి లభించడం సంతోషించదగిన అంశమని ప్రధానమంత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని నరసాపురం ప్రాంతానికి చెందిన అల్లికల కళ - లేస్ క్రాఫ్ట్ కు ఎంతో ప్రత్యేక ఉందని ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ కళ కు జీఐ కూడా ట్యాగ్ కూడా లభించడం విశేషమని, లక్షలాది మంది మహిళలు ఈ కళాకృతులతో ఉపాధి పొందుతున్నారని మోదీ అన్నారు.

**బైట్ - ఆంధ్రప్రదేశ్ లేస్ క్రాఫ్ట్**

**3.** వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ లో యువత అధిక సంఖ్యలో పాలు పంచుకోవడం స్వాగతించ దగిన పరిణామంగా ప్రధానమంత్రి నరేంద్రమోది అభివర్ణించారు. ఈ అంశంపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో 50 లక్షలకు పైగా యువతరం పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. యంగ్ లీడర్స్ డైలాగ్ రెండో కార్యక్రమం వచ్చేనెల 12వ తేదీ జాతీయ యువజన దినోత్సవం ... స్వామి వివేకానంద జయంతి రోజున జరుగుతుందన్నారు.

**బైట్ - విబి యంగ్లీడర్స్ డైలాగ్ అండ్ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్**

**4. జమ్మూ బౌద్ధ స్థూపాలు**

జమ్మూ కశ్మీర్ రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక వారసత్వం ఎంతో ఘనమైనదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. బారాముల్లా , జెహన్‌పోరాలో ఉన్న బౌద్ధ ఆరామాలకు దాదాపు రెండు వేల సంవత్సరాల చరిత్ర ఉందని, కొండలు, గుట్టలుగా గోచరమయ్యేవన్ని అప్పటి భారీ మానవ నిర్మిత కట్టడాల అవశేషాలుగా చారిత్రక పరిశోధకలు నిర్ధారించారని ప్రధానమంత్రి అన్నారు. ఫ్రాన్స్ లోని ఒక మ్యూజియం లో ఉన్న పురావస్తు శాలలో ఈ కట్టడాల ఛాయాచిత్రాలు కనుగొనడం అలనాటి మన ఘనమైన చరిత్రకు నిదర్శనమన్నారు.

**బైట్ - జమ్మూ బౌద్ధ స్థూపాలు**

**5. దుబాయ్ లో కన్నడ, కాశీ తమిళ సంగమం**

వివిధ దేశాల్లో నివసిస్తున్న భారతీయులు.. మన వారసత్వ మూలాలతో మమేకం అవుతూ మన దేశ ఔనత్యాన్ని, భాష, సాంస్కృతిక వైభవాన్ని కొనసాగిస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. దుబాయ్ లో కన్నడ పాఠశాల , ఫిజీలోని రాకీలో ఉన్న తమిళ పాఠశాల ల గురించి ఈరోజు మన్ కీ బాత్ ప్రసంగంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు.

**బైట్ - దుబాయ్ కన్నడ, కాశీ తమిళం**

6. వచ్చే నెలలో మన దేశం 77వ గణతంత్ర దినోత్సవం జరుపుకుంటుందని, ఇలాంటి ప్రత్యేక సందర్భాలలో స్వాతంత్ర సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతలు అందించిన స్ఫూర్తి, చైతన్యం మన ముందు సాకారం అవుతాయని ప్రధానమంత్రి అన్నారు. దేశ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న అజ్ఞాన వీరులెందరో ఉన్నారని, వారికి సరైన గుర్తింపు రాలేదని, ఈ సందర్భంగా ఒడిశాకు చెందిన అలాంటి స్వాతంత్ర సమరయోధురాలు పార్వతీగిరి గురించి మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు.

**బైట్ ... స్వాతంత్ర సమరయోధురాలు**

**7. వికసిత్ భారత్**

వికసిత్ భారత్ ఆవిష్కరణ కోసం ప్రజలు మన్ కీ బాత్ లో అనేక అంశాలను తనతో పంచుకుంటున్నారని ప్రధానమంత్రి అన్నారు. వారి సూచనలు, సలహాలు వికసిత్ భారత్ ఆవిష్కరణలో కీలక భూమిక పోషిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఈ సంకల్ప స్ఫూర్తితో 2026 సంవత్సరం అన్ని రంగాల్లో దేశం పురోగమించాలని ప్రధానమంత్రి ఆకాంక్ష వ్యక్తం చేశారు.

**NSD**

**ANNOUNCEMENT**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగానికి తెలుగు అనువాదం ఈ రాత్రి 8 గంటలకు పునఃప్రసారమవుతుంది.

**DESK**

**28 12 2025:**

**YEAR ENDER – INFRASTRUCTURE:**

ఈ ఏడాది కాలం దేశ అభివృద్ధి ప్రయాణంలో కీలక అధ్యాయంగా నిలిచింది. పాలనా విధానాలు ప్రగతిగా , సంకల్పం ప్రభావంగా మారిన కాలం. 'సంస్కరణల సంవత్సరం ' – సిరీస్ లో, ఈరోజు మౌలిక సదుపాయాల రంగంలో దేశం సాధించిన ప్రగతిపై ఒక నివేదిక.

**(VOICE CAST:** మౌలిక సదుపాయాల రంగంలో ఈ ఏడాది అన్ని కోణాల్లో దేశం పరివర్తనాత్మక ప్రగతిని సాధించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం మఔలిక సదుపాయాల రంగంలో మూలధన పెట్టుబడిని పదకొండు లక్షల కోట్ల రూపాయలకు పైగా అంతే, GDPలో 3.1 శాతానికి పెంచింది. ఈ ఏడాది రైల్వే అభివృద్ధి పలు మైలురాళ్లను దాటింది. సముద్రంపై దేశపు మొదటిరైల్వే వర్టికల్ వంతెన - పాంబన్ ఐకానిక్ వంతెన తమిళనాడులో ప్రారంభం అయింది. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్ ప్రాజెక్ట్ కింద చెనాబ్ వంతెన, మొదటిసారిగా, మిజోరాం రాష్ట్రాన్ని రైల్వే నెట్‌వర్క్ తో అనుసంధానించటం లాంటి ప్రాజెక్టులు ప్రజల జీవితాలలో పరివర్తన తెస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు.

**(బైట్ - నరేంద్ర మోదీ)**

పదేళ్ళ క్రితం 240 కిలో మీటరర్లుగా ఉన్న మెట్రో రైలు నెట్‌వర్క్ ఈ ఏడాదికి వెయ్యి కిలో మీటర్లకు పైగా విస్తరించటంతో దేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మెట్రో వ్యవస్థగా అవతరించింది. వందే భారత్ రైళ్లు ప్రాంతాల మధ్య కనెక్టివిటీని మెరుగు పరిచాయి. విమానాశ్రయాల సంఖ్య 74 నుండి ఇప్పుడు 163కి పెరిగి ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్‌గా అవతరించింది. జాతీయ రహదారుల నెట్‌వర్క్ కూడా గణనీయంగా పెరగటం లాంటి ఈ పరిణామాలు ఈ ఏడాది ఆర్థిక విస్తరణకు ఎంతో దోహదపడ్డాయి.

**MSL**

**అసెంబ్లీ సమావేశాలు**

రేపటి నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో పలు కీలక అంశాలు చర్చకు రానున్నాయి. ముఖ్యంగా నదీజలాలు , స్థానిక సంస్థల ఎన్నికల గురించి అసెంబ్లీలో చర్చించే అవకాశం ఉంది. ఈ సమావేశాల్లో కృష్ణా, గోదావరి నదీ జలాల హక్కుల రక్షణ , పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి నీటి కేటాయింపులు తగ్గించిన అంశం , కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై సమీక్ష , హామీల అమలులో లోపాలు , రైతు రుణమాఫీ అమలుపై ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు ప్రశ్నించే అవకాశముంది.

డెస్క్

**వాతావరణం**

రాష్ట్రంలో తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి శీతల గాలులు వీస్తున్నట్లు వాతావరణ కేంద్రం తెలియజేసింది. రాష్ట్ర వ్యాప్తంగా రాగల రెండు రోజుల పాటు కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 2 నుం చి 3 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

పీఎన్